- సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల నిలిపివేత
- మద్యం కేసులో నడ్డాను విచారించరా?: అతిశీ
- రక్తపరీక్షతో గుండెపోటును ముందే పసిగట్టొచ్చు
- బెంగాల్‌లో ఎన్ఐఏ అధికారులపై కేసు
- హమాస్-ఇజ్రాయెల్ యుద్ధానికి ఆరునెలలు

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA




**'కొమురవెల్లి' టెండర్లలో గోల్‌మాల్**

మార్కెట్ కంటే రెట్టింపు ధరలు

నాణ్యమైన వస్తువులకు కోత

చోద్యం చూస్తున్న అధికారులు › 10


సోమవారం MONDAY 8.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 284 ‖ వెల (Price) రూ.6.50 | అమావాస్య


సోమవారం, సూర్యోదయం: 6-05, సూర్యాస్తమయం: 6-31. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు ఫాల్గుణ మాసం తిథి: అమావాస్య రాత్రి 11-50 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర పగలు 10-12 వరకు. వర్జ్యం: రాత్రి 8-53 నుంచి రాత్రి 10-17 వరకు. రాహుకాలం: ఉదయం 7-39 నుంచి ఉదయం 9-12 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-42 నుంచి పగలు 1-32 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: తెల్లవారు జామున 5-24 నుంచి మర్నాడు ఉదయం 6-04 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# నాడు.. నేడు.. అదే ఉరితాడు!



అంతులేని కథ అన్నదాతల వ్యథ | తరాలు మారినా అదే తలరాత!!

## 20 ఏండ్ల క్రితం తండ్రి.. ఇప్పుడు కొడుకు బలవన్మరణం



**అనాథ అయిన అనసూయ**

రెక్కల కష్టంతో ఎవుసం చేసుకుంటున్న ఆ కుటుంబాన్ని పెట్టుబడికి చేసిన అప్పు కట్లపామై కాటేసింది. సమైక్యపాలనలో సాగునీటి కష్టాల నడుమ కన్నీటి సేద్యం చేసిన ఆ కుటుంబ పెద్ద... 20 ఏండ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నడు. ఇద్దరు చిన్నపిల్లలను వెంటబెట్టుకుని పుట్టింటికి వచ్చిన అగ్గు అనసూయనూ అవే కష్టాలు వెంబడించాయి. కూలీనాలీ చేసుకుంటూ బిడ్డ పెండ్లి చేసిన ఆ తల్లికి చెట్టంత ఎదిగిన కొడుకు మధుకర్ చేతికొచ్చిండని సంబురపడ్డది. మళ్లీ ఎవుసంలోకి దిగిన కొడుకునూ పెట్టుబడి కష్టాలు వెంటాడాయి. కౌలుకు తీసుకుని చేసిన పొలంలో దిగుబడి కరువైంది. అప్పులు తీర్చే మార్గం కానరాక పురుగుమందు తాగి ప్రాణం తీసుకున్నడు. నాడు భర్త.. నేడు కొడుకు అప్పులకే బలవడంతో అనసూయ అనాథగా మారింది.

సాగని సాగుబడి.. అప్పు దిగులే దిగుబడి

రైతు కుటుంబాన్ని కాటేసిన కరువు

సమైక్య పాలనలో మల్లయ్య ఆత్మహత్య

ఇటీవల కొడుకు మధుకర్ బలవన్మరణం

కన్నెత్తి చూడని ప్రభుత్వ అధికారులు

***రాష్ట్రంలో కరువొచ్చింది. మళ్లీ రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయి. అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కోరితే.. ఆత్మహత్య చేసుకున్న రైతుల వివరాలివ్వాలని సీఎం రేవంత్ సూచించారు. ముఖ్యమంత్రి అడిగిన నాలుగు గంటల్లోనే.. గత మూడునెలల్లో బలవన్మరణానికి పాల్పడిన 200మంది రైతుల జాబితాను సామాజిక మాధ్యమాల ద్వారా అందించినట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.***

ఆ జాబితా పంపిన కొద్దిగంటలకే.. మంత్రి ఉత్తమ్ విస్మయకర వ్యాఖ్యలు చేశారు. అసలు రాష్ట్రంలో ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోలేదని చెప్పారు. తాజాగా మంత్రి కోమటిరెడ్డి కూడా అలాంటి మాటలే మాట్లాడారు. అప్పుల కారణంగా, కరువు కారణంగా ఒక్కరైతు కూడా ఆత్మహత్య చేసుకోలేదన్నారు. ఇదీ ప్రభుత్వ పెద్దల మాట! నిజాలను గుర్తించడానికి నిరాకరిస్తున్న తీరు!

***ఈ నేపథ్యంలో వాస్తవపరిస్థితిని వివరించేందుకు అక్షర సాక్ష్యాలుగా రైతు ఆత్మహత్యలపై కొన్ని కేస్‌స్టడీస్ నేటినుంచి..***

› 2



## అప్పులతో ఒక్కరైతూ ఆత్మహత్య చేసుకోలె

**పంటలు ఎండిన మాట వాస్తవమే**

**మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు**

సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 7 : కరువు కారణంగా అప్పులపాలై రైతులెవరూ చనిపోలేదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎండిన పంట లెక్కలు తీసి రైతులకు తగిన నష్టపరిహారం అందిస్తామని పేర్కొన్నారు. ఆదివారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని రాయిన్‌గూడెంలో మీడియాతో మాట్లాడారు. నల్లగొండ జిల్లాలో › 8వ పేజీలో





## మరో ఇద్దరు అన్నదాతల ఆత్మహత్య

దిగుబడి రాక.. అప్పు తీర్చలేక

సిద్దిపేట, మానుకోట జిల్లాల్లో ఇద్దరు రైతుల బలవన్మరణం

ఎండిన పొలంవద్దే పురుగు మందు తాగిన చిక్కుడు శ్రీను

రూ.5 లక్షల అప్పుతెచ్చి సాగు చేస్తే వచ్చింది 4 క్వింటాళ్లే..

ఆవేదనతో ఆత్మహత్య చేసుకున్న జాటోత్ శ్రీను › 2

- **సాగు భారంతోనే సచ్చిపోయిండు**





"మాకు రెండెకరాల పొలముంది. దానిపై ఇప్పటికే రూ.5 లక్షల అప్పు ఉన్నది. రెండు ఎకరాల్లో వరి పంట ఏసినం. నీళ్లు లేక పంట మొత్తం ఎండిపోతున్నది. ఉన్న ఒక్క బోరులో నీళ్లు రావడం లేదు. రూ.80 వేల అప్పు తెచ్చి కొత్తగా బోర్ ఏసిండు. దాంట్లో కూడా నీళ్లు పడలేదు. పంట చేతికి వస్తే కొంత ఉపశమనం దొరుకుతుందని అంటుండేవాడు. పంట ఎండిపోవటం, అప్పులు పెరిగిపోవటంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాకు, నా పిల్లలకు దిక్కెవరు?"

*- శ్రీశైల (ఆత్మహత్య చేసుకున్న రైతు భార్య), మదిగట్ల, మహబూబ్‌నగర్ జిల్లా*

## చావుపైనా రాజకీయం!

**రైతు శ్రీశైలం ఆత్మహత్యకు అప్పు కారణం కాదని నిరూపించేందుకు కాంగ్రెస్ నేతల విఫలయత్నం**

**కడుపునొప్పి భరించలేకే ఆత్మహత్య: తహసీల్దార్**

**మృతుడి ఇంటిని, పొలాన్ని పరిశీలించిన బృందం**

**5 లక్షల అప్పుతోనే ఆత్మహత్య: మృతుడి భార్య**

**సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలో రైతు శ్రీశైలం బలవన్మరణాన్ని పక్కదారి పట్టించే యత్నాలు**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ భూత్పూర్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్‌లో రైతు ఆత్మహత్యకు రాజకీయ రంగు పులుముతున్నారు. సీఎం జిల్లాలో రైతు బలవన్మరణాన్ని పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ నాయకులు విఫల యత్నం చేశారు. మృతుడి భార్య ఆత్మహత్య చేసుకున్నాడని చెప్తుంటే, › 2వ పేజీలో



## బెంగళూరులో కలరా కలకలం

**ఇద్దరు మెడికోలకు పాజిటివ్**

**అప్రమత్తమైన ఆరోగ్య శాఖ** › 11

## పర్యావరణానికి జీన్స్‌తో హాని!

**ఒక జత జీన్స్‌తో 2.5 కిలోల కార్బన్‌డయాక్సైడ్ ఉత్పత్తి** › 11

**ఇది కారులో 10 కిలోమీటర్లు ప్రయాణించటంతో సమానం**

**చైనా వర్సిటీ అధ్యయనం వెల్లడి**



## రాష్ట్రం నిప్పుల కుంపటి

**దంచికొడుతున్న ఎండలు**

**రికార్డు స్థాయికి గరిష్ఠ ఉష్ణోగ్రత**

**వడదెబ్బతో ఇద్దరి మృతి** › 8

## క్యాన్సర్ మందులనూ వదలని మాఫియా

**అధిక ధరలకు లెట్రోజోల్ మాత్రల అమ్మకం**

**హైదరాబాద్, నల్లగొండలో దాడులు.. మందుల సీజ్** › 8



## ప్రజాపాలన కాదు.. ప్రతీకార పాలన

గ్యారెంటీల ప్రభుత్వం కాదిది గారడీ సర్కారు

తెలంగాణవాదులకు, ద్రోహులకు మధ్య పోరు

పదేండ్ల అభివృద్ధికి, 100 రోజుల అబద్ధాలకు మధ్యే లోక్‌సభ ఎన్నికలు: ఆర్ఎస్ ప్రవీణ్

*200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్తుంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం వారి అడ్రస్సులు చెప్పండి, విచారణ చేసి ఎన్నికల తర్వాత ఆదుకుంటామని అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అంటూ హామీలిచ్చింది. ఇది గ్యారెంటీల ప్రభుత్వం కాదు.. గారడీల ప్రభుత్వం.*

*-బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్*

› 3



## ఫిరాయింపులపై కాంగ్రెస్ నీతులా?

రాహుల్‌గాంధీకి చిత్తశుద్ధి ఉంటే కడియం, దానం నాగేందర్, తెల్లంపై అనర్హత వేటు వేయాలి

జేబుదొంగల్లా, పగటిదొంగల్లా కాంగ్రెస్ పాలన

కష్టపడటమంటే ఢిల్లీకి కప్పం కట్టడమేనా?

కాంగ్రెస్ హామీలు నీటిమూటలు: జగదీశ్‌రెడ్డి

*అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఐదు హామీలంటూ మరో మోసానికి తెరలేపారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వలేదు. ఇప్పుడు ఏడాదికి లక్ష ఇస్తామంటున్నారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్‌ను నిలిపివేసి ప్రతి విద్యార్థికి లక్ష స్కాలర్‌షిప్స్ అంటూ మోసంచేస్తున్నారు. కాంగ్రెస్ హామీలు నీటిమూటలని వంద రోజుల్లో తేలిపోయింది.*

*-మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి*

› 3

- **డ్రమ్ము నిశ్చయమ్మురా.. జలమ్ము లేదురా!!**



హైదరాబాద్ మహానగరం మంచినీళ్ల కోసం అల్లాడుతున్నది. బిందెలతో పరుగులు.. ట్యాంకర్ల వద్ద తోపులాటలు మళ్లీ కనిపిస్తున్నాయి. రోజుకు సగటున 6500కు పైగా వాటర్ ట్యాంకర్లు బుక్ అవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. బస్తీలు, శివారు ప్రాంతాల్లో నీటిగోస మరింత తీవ్రంగా ఉన్నది. వచ్చే కొంచెం నీటిని బిందెలు, డ్రమ్ములలో నిల్వ ఉంచుకుని దినచర్యకు వాడుతున్నారు. సైదాబాద్‌లోని సింగరేణి కాలనీలో స్థానికులు నీటిని పట్టుకునేందుకు ఇండ్లముందు పెట్టుకున్న డ్రమ్ములు.

# పైసలు ఏమైనయ్?

## రాబడి భారీగా పెరిగినా చెల్లింపుల్లేవ్

3 నెలల్లో 4వేల కోట్ల అదనపు ఆదాయం

వివిధ శాఖలకు ప్రభుత్వం భారీ లక్ష్యాలు

ముక్కుపిండి వసూలు చేస్తున్న అధికారులు

అప్పుల్లోనూ ఎక్కడా వెనక్కి తగ్గని సర్కారు

ఇప్పటివరకు రూ.18వేల కోట్ల రుణాలు

అయినా పెండింగ్‌లోనే వివిధ చెల్లింపులు

కేంద్ర ప్రభుత్వం ముందూ బీద అరుపులు

ఆదాయం ఎటు పోతున్నదని అనుమానాలు

"లంకె బిందెలు ఉన్నాయని అనుకుంటే.. ఇక్కడ ఖాళీ కుండలు కనిపిస్తున్నయి"

*- డిసెంబర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి కామెంట్*

రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది.. మీరే సహకరించాలి


*-కేంద్రం వద్ద సీఎం బీద అరుపులు*

ఆదాయం కన్నా చెల్లింపులే ఎక్కువగా ఉన్నాయి. రైతుబంధు, రుణమాఫీ వంటివి ఆలస్యం అవుతాయి.

*-ప్రభుత్వం చెప్తున్న మాటలివి*

"ఖజానా ఖాళీగా ఉంది.. బిల్లులు చెల్లించే పరిస్థితి లేదు"

*- కాంట్రాక్టర్లకు, ఇతరులకు అధికారుల సమాధానం*



హైదరాబాద్, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ)

**కానీ** వాస్తవ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉన్నది. డిసెంబర్ నుంచి రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరిగిందని గణాంకాలు చెప్తున్నాయి. ఫిబ్రవరి నాటికి మూడు నెలల్లోనే అదనంగా రూ.4వేల కోట్ల మేర అదనపు ఆదాయం వచ్చినట్టు ఆర్థిక శాఖ వర్గాలు తెలిపాయి. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం పన్నుల వసూలు, జరిమానాలపై ప్రధానంగా దృష్టి సారించింది. ఇసుక, మద్యం, జీఎస్టీ తదితర ఆదాయ మార్గాలను పెంచే పనిని మొదలు పెట్టింది. వసూళ్లను కఠినతరం చేయాలని సంబంధిత శాఖలకు, అధికారులకు లక్ష్యాలను నిర్దేశించింది. దీంతో అధికారులు › 10వ పేజీలో



## ప్రభుత్వ డాక్టర్‌పై యూత్‌నేత బూతులు

**ఫోన్ ఎత్తలేదని రాయలేని భాషలో తిట్లు**

**ములుగు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవిచందర్ దౌర్జన్యం**

**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని సూపరింటెండెంట్ వెల్లడి** › 2

## వాచీల స్మగ్లింగ్ కేసులో పొంగులేటి కొడుకు!

విచారణకు రావాలని మంత్రి తనయుడికి చెన్నై కస్టమ్స్ అధికారుల నోటీసులు

డెంగ్యూతో బాధపడుతున్న.. 27న వస్తా: హర్ష

కేసులో తన ప్రమేయం లేదని వివరణ



హైదరాబాద్, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ): ఖరీదైన చేతి గడియారాల అక్రమ రవాణా కేసులో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు పొంగులేటి హర్షరెడ్డికి చెన్నై కస్టమ్స్ అధికారులు నోటీసులు ఇచ్చినట్టు తెలిసింది. అధికారులు గత నెల 28న నోటీసులు ఇచ్చినట్టు, ఈనెల 4న (గురువారం) విచారణకు హాజరుకావాలని అందులో సూచించినట్టు సమాచారం. అయితే డెంగ్యూ సోకి చికిత్స తీసుకుంటున్నానని, ఈ నెల 27న హాజరవుతానని హర్ష ఈ నెల 3న సమాధానం ఇచ్చినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో కొన్ని జాతీయ మీడియా సంస్థలు హర్షను సంప్రదించగా.. వాచీల అక్రమ రవాణా కేసులో తనకు ప్రమేయం లేదని, నిరాధారమని చెప్పినట్టు సమాచారం. అనారోగ్యంతో కస్టమ్స్ విచారణకు హాజరు కాలేకపోతున్నానని, ఈ నెల 27న తప్పనిసరిగా హాజరై వాదనలు వినిపిస్తానని వెల్లడించినట్టు తెలిసింది.

**హాంకాంగ్ టు చెన్నై.. వయా సింగపూర్!**

చెన్నై విమానాశ్రయంలో ఫిబ్రవరి 5న కస్టమ్స్ అధికారులు రెండు లగ్జరీ వాచీలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని మహమ్మద్ ఫహెర్దీన్ › 3వ పేజీలో